**FORUM FOR GOOD GOVERNANCE**
REGISTRATION NO. 653/2009

President :
**M. Padmanabha Reddy** I.F.S.(R)

Vice President :
**S. Gopal Reddy** I.P.S.(R)

Secretary :
**Soma Srinivas Reddy** B.E
Founder: M/s. SSREC

Joint Secretary :
**P. Bhaskar Reddy**
Managing Partner
PBR Select / Social Activist

Treasurer :
**N. Sridevi**
Advocate

Executive Committee :

**P.K. Jha** I.F.S.(R)

**T. Vivek**
Former Member, TGPSC

**Capt. M. Suresh Reddy** B.E
(Retd. IAF)

**V. Arvind Reddy**
All India Sarva Seva Sangh
President

**M. Venkata Rao** C.T.O.(R)

**C. Vishnuvardhan Reddy**
Organic Farmer / Builder

**M. Nikhil Reddy** M.B.A.(F)
Industrialist

L. No. FGG/CM/REP/ 121 /2024 హైదరాబాదు 4-9-2024

గౌ// ముఖ్యమంత్రి గారు
తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాదు

అయ్యా !

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యా కమీషన్ ఏర్పాటు చేయటాన్ని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ స్వాగతిస్తుంది. విద్యా కమీషన్ యొక్క ఉద్దేశ్యాలు ముఖ్యంగా విద్యకు సంబంధించిన వివిధ అంశాలపై సిఫారసులు మరియు సూచనలు చేయుట. అయితే, విద్యా కమీషన్ ఒక జి.ఓ. ద్వార ఏర్పాటు చేయబడింది. మరి దాని సూచనలు, సలహాలు ఎంతవరకు విద్యాశాఖ వారు అమలు పరుస్తారన్నది ప్రశ్న. ఇచ్చుట కొన్ని కమీషన్ల పనితీరు పరిశీలించవలసిన అవసరముంది.

1. **రాష్ట్ర ఆర్థిక సంఘం :** రాజ్యాంగ అనుకరణ 243 - I ప్రకారము ప్రతి రాష్ట్రంలో రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని రాష్ట్ర గవర్నర్ గారు నియమిస్తారు. ఈ సంఘం రాష్ట్రంలోని గ్రామ పంచాయితీల ఆర్థిక స్థితిగతులను పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ పద్దుల క్రింద వచ్చే ఆదాయానికి శాస్త్రీయబద్ధంగా రాష్ట్రం మరియు పంచాయితీలకు పంపకం చేయడానికి విధివిధానాలు చెపుతూ గవర్నర్ గారికి తమ నివేదిక అందజేస్తుంది. ఇట్టి నివేదికను గవర్నరు గారు అసెంబ్లీలో ఉంచేందుకు చర్యలు తీసుకుంటారు.

Contd......2

H. No. 6-1-69, Flat No.204, G.K.R. Mansion, Lakdikapool, Saifabad, Hyderabad – 500004, TS, India
Phone: 040-23230334, E-mail: ffggapindia@gmail.com, Website: www.fggindia.org

అయితే గత 10 సంవత్సరాలలో ఆర్థిక సంఘం సిఫారసులను అప్పటి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అదీకాక ఆర్థిక సంఘం నివేదికలు శాసనసభ ముందు ఉంచడం జరుగలేదు

2. **తెలంగాణ విజిలెన్స్ కమీషన్ :** తెలంగాణ విజిలెన్స్ కమీషన్ (టి.వి.సి.) మార్చి 2015లో ఏర్పాటు చేయబడింది. పాలనలో అవినీతిని అరికట్టుట అలాగే పరిపాలన సరిగా జరిగేటట్లు చూడడానికి ఏర్పాటు చేయబడింది. టి.వి.సి.కి కమీషనర్‌గా సీనియర్ పదవిలో ఉన్న లేదా విశ్రాంత ఐ.ఏ.ఎస్. లేదా ఐ.పి.ఎస్. అధికారిని నియమిస్తారు. టి.వి.సి. ప్రభుత్వ అధికారులు పాలనలో అవినీతి, మిస్ కండక్ట్ , నిబద్ధత లేకపోవడం మరియు ఇతర అవినీతి చర్యలపై ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇస్తుంది. టి.వి.సి. ఇచ్చిన సూచనలు, సలహాలపై ప్రభుత్వం విభేదించినప్పుడు ఆ దస్త్రంపై ముఖ్యమంత్రి ఆమోదం కావాలి. అటు తరువాత ఎందుకు విభేదించినారో తెలుపుతూ ఒక నోటు ద్వార అసెంబ్లీలో ఉంచాలి. టి.వి.సి. ప్రతి సంవత్సరము మే నెలలో తమ నివేదికలు రాష్ట్ర గవర్నర్ గారికి ఇవ్వగా ఆయన వాటిని అసెంబ్లీలో ఉంచడానికి చర్యలు తీసుకుంటారు. అయితే గత తొమ్మిది సంవత్సరాలుగా టి.వి.సి. వారు తొమ్మిది రిపోర్టులు ఇచ్చినా వాటిపై చర్యలు తీసుకొని అసెంబ్లీలో ఉంచిన దాఖలాలు లేవు.

3. **తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ :** ఉన్నత విద్యా అభివృద్ధికై రాష్ట్రాలలో స్టేట్ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఏర్పాటు చేయాలని జాతీయ విద్యా పాలసీ చెప్పింది. అందుకు అనుగుణంగా 1988 ఉమ్మడి రాష్ట్రం కౌన్సిల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే గత పది సంవత్సరాలలో యూనివర్సిటీలో వైస్ చాన్సలర్ల నియామకం హైకోర్టు వారిఅక్షింతలతో తప్ప నియామకాలు జరుగలేదు. ప్రస్తుతము యూనివర్సిటీలన్నీ వైస్ చాన్సలర్లు లేక పాలన సాగిస్తున్నాయి. మొత్తము తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్య అతి దీనస్థితిలో ఉంది. స్టేట్ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ వారి సలహాలు, సూచనలను సచివాలయంలో పట్టించుకునే నాధుడు లేదు.

Contd........3

ఈవిధంగా, రాజ్యాంగ నిర్దేశ్యంతో ఏర్పాటు చేయబడ్డ రాష్ట్ర ఆర్థిక సంఘం చట్టం ద్వార ఏర్పాటు అయిన స్టేట్ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ అలాగే అవినీతికి అడ్డుకట్ట వేయడానికి ఏర్పాటైన విజిలెన్స్ కమీషన్ సూచనలను, సలహాలను సచివాలయంలో ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇట్టి పరిస్థితిలో ఒక జి.ఓ. ద్వార ఏర్పాటైన టి.వి.సి. సలహాలు, సూచనలకు సచివాలయంలో తగిన రీతిన చర్యలు తీసుకుంటారనుకోవడం అయ్యే పనికాదు.

ఇందుకొరకై టి.వి.సి. యొక్క సూచనలు, సలహాలు తప్పనిసరిగా అమలుచేయాలి. అలాగే టి.వి.సి సూచనలు, సలహాలు నివేదిక రాష్ట్ర శాసనసభ ముందు ఉంచడానికి ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని గౌ// ముఖ్యమంత్రి గారిని ఫోరం పర్ గుడ్ గవర్నెన్స్ కోరుతుంది.

భవదీయుడు

యం. పద్మనాభరెడ్డి
అధ్యక్షులు
ఫోరం పర్ గుడ్ గవర్నెన్స్

# విద్యా కమిషన్ సిఫారసులను

# అమలు చేస్తారా ?

## సీఎంకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

హైదరాబాద్, సెప్టెంబర్ 4 (ఆంధ్ర జ్యోతి): రాష్ట్రంలో విద్యా కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని, అయితే.. ఈ విద్యా కమిషన్ చేసే సిఫారసులను అమలు చేస్తారా అని 'ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్(ఎఫ్‌జీజీ)' ప్రశ్నించింది. ఈమేరకు ఎఫ్‌జీజీ అధ్యక్షుడు ఎం.పద్మనాభరెడ్డి బుధవారం సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ విద్యా కమిషన్‌ను ఒక జీఓ ద్వారా ఏర్పాటు చేశారని, అలాంటప్పుడు విద్యా శాఖ దాని సూచనలు ఎంతవరకు అమలు చేస్తుందన్నది ప్రశ్నార్థకంగా ఉందని తెలిపింది. రాజ్యాంగం ప్రకారం ఏర్పాటైన ఆర్థిక సంఘం, రాష్ట్ర చట్టాల మేరకు ఏర్పాటైన ఉన్నత విద్యా మండలి, విజిలెన్స్ కమిషన్ చేసే సిఫారసులకే గతి లేకుండా పోయిందని, అలాంటప్పుడు విద్యా కమిషన్ చేసే సిఫారసులను అమలు చేస్తారా అన్నది సందిగ్ధంగా ఉందని పేర్కొన్నది. విజిలెన్స్ కమిషన్ నివేదికలను అసెంబ్లీలో చర్చకు పెట్టాలని డిమాండ్ చేసింది.